తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం,29.06.2024 పేజీలు : 08





# మంజీరా.. మీ జాగీరా?

## మన సంపద పక్క రాష్ట్రాలకు..

- ఇసుకాసురులకు వత్తాసు పలుకుతున్న పోలీసులు రెవెన్యూ శాఖ అధికారులు
- వ్యవహారంపై కలెక్టర్‌కు ఫిర్యాదు
- మైనింగ్ శాఖకు బెదరని గుత్తేదారులు

**బిచ్కుంద జూన్ (జనంసాక్షి)** ఎన్నో సంవత్సరాలుగా కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సంపద పక్క రాష్ట్రాలకు బడా నాయకులతో చేతులు కలిపి తరలిస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా అక్రమార్కులు అడ్డగోలుగా అక్రమ ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. జీరోలో నింపి కర్ణాటక , మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ వంటి రాష్ట్రాల్లో ఇసుకను తరలిస్తున్నారు. కాగా ఇసుకాసురులకు బిచ్కుంద మండల పోలీసులు మరియు రెవెన్యూ శాఖ అధికారులు వత్తాసు పలుకుతూ సహకరిస్తున్నారు. దీంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. ఒకప్పుడు ఇసుక మేటలతో సుందరంగా కనిపించిన నదీ పరివాహక ప్రాంతాలు కొందరు స్వార్థపరులు, అక్రమార్కుల చర్యల కారణంగా స్వరూపాన్ని కోల్పోతున్నాయి. పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా దాన్ని అరికట్టాల్సిన అధికారులు అదేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

**కలెక్టర్ కు పలువురు ఫిర్యాదులు**

ఎంపీకు పోటీ చేసిన అభ్యర్థులు, బార్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు కలెక్టర్ కు అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని ఫిర్యాదులు చేసారు. ముఖ్యంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఒకరిపై ఒకరు

మిగతా 2లో..

# జైపాలస్తీన్ అంటే దాడులు చేస్తారా..?

**గాంధీ హంతకులకు వత్తాసు పలికేవాళ్లకు పాలించే హక్కు ఉందొచ్చా!**

**ఎంఐఎం అధినేత నివాసంపై దుండగుల దాడిని ఖండించిన గులాం అహ్మద్ హుస్సేన్**



**కరీంనగర్, జూన్ 28 (జనంసాక్షి) :** మహాత్మాగాంధీని చంపిన హంతకులకు వత్తాసు పలుకుతూ, గాడ్సేను స్మరించే వారు, పొగిడే వాళ్లు దేశాన్ని పాలించవచ్చు కానీ, మన దేశానికి కు ఫ్రెండ్లీ దేశమైన పాలస్తీనాకు మద్దతుగా జై పాలస్తీన్ అన్నందుకు ఆకాశం ఊడిబడ్డట్లు రాద్ధాంతం చేసి తమ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ నివాసం పై అర్థరాత్రి దుండగులు దాడి చేయడం సిగ్గు మాలిన చర్యఅని, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుసేన్ అభివర్ణించారు. అసదుద్దీన్ ఓవైసీ నివాసం పై దుండగులు దాడి జరపడాన్ని శుక్రవారం పత్రిక ప్రకటనలో ఆయన ఖండించారు. గాడ్సే వారసులను దేశం నుంచి బహిష్కరించే దమ్ము ఉందా, కనీసం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే ధైర్యం కేంద్ర ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. సోషల్ మీడియా వేదికగా విశ్వవ్యాప్తంగా ప్రజలు పాలస్తీనాకు మద్దతు పలికిన అంశాలు చూడలేదా, వినలేదా అని ప్రశ్నించారు. ఇదే కోణంలో తమ అధినేత సైతం జైపాలస్తీన్ అని ఉంటారని ఇందులో తప్పు ఏముందన్నారు. దేశంలో ఎన్నో సమస్యలను పక్కనపెట్టి, ఈ అంశాన్ని భూతద్దంలో పెట్టి బిజెపి, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ లు తమ ఉనికిని చాటుకునేందుకు రాజకీయ దుమారాన్ని సృష్టించడం సిగ్గుచేటు అన్నారు. తమ అధినేత ఓవైసీ రాజీనామాను కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ ఎన్నికల కమిషనర్ కార్యాలయం సమీపంలో విపక్ష పార్టీకి చెందిన ఎంపీ నివాసం పై వరుస దాడులు చేస్తున్నప్పటికీ, పోలీసు యంత్రాంగం దాడులను అరికట్టడంలో, నిఘా వర్గాలు పసిగట్టడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఓవైసీ నివాసం వద్ద కట్టుదిట్టమైన మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.




# బొగ్గు గనుల వేలం ఆపాలి

**గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలి**

**సీపీఎం జిల్లా కమిటీ డిమాండ్..**

**గోదావరిఖని, జూన్ 28, (జనంసాక్షి) :** కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను ఆపి సింగరేణికి నేరుగా కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రామాచారి డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో ప్ల-కార్డ్సతో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బిజెపి ప్రభుత్వం వేలంపాట వేస్తున్నదని, సింగరేణి కంపెనీ కూడా ప్రైవేట్ సంస్థలతో వేలంపాటలో పోటీపడాలనే స్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు.వాస్తవానికి శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు అవకాశం కల్పించడం సరైంది కాదన్నారు మన రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి గారు హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం సిగ్గుచేటు అని అన్నారు. బొగ్గు గనులన్నీ ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణికి మిగిలేదేముంటుందని క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరిచి నిర్వీర్యం చేసే ప్రయత్నం

మిగతా 2లో..

# జాతీయ రహదారి భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి,జూన్ 28(జనంసాక్షి) :** వరంగల్ -మంచిర్యాల మధ్య 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంచిర్యాల -వరంగల్ జాతీయ రహదారి భూ సేకరణపై అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.వరంగల్-మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణం భూ సేకరణ ప్రక్రియ పురోగతి వివరాలు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, తహసిల్దార్ లు, అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, కలెక్టరేట్ విభాగం సూపరింటెండెంట్ సునీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి**

పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా 10 రోజుల్లో పూర్తి చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తే వెంటనే బిల్లులు చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. జూలై 10 నాటికి ప్రతి ప్రభుత్వ పాఠశాల సంపూర్ణంగా సన్నద్ధం కావాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మిగతా 2లో..

# ప్రేమికుల ఆత్మహత్యాయత్నం

**ప్రేమికుడి మృతి**

**చికిత్స పొందుతూ ప్రియురాలు మృతి..**

**ముస్తాబాద్(జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో మూడు రోజుల క్రితం ఓ ప్రేమజంట ఆత్మహత్య చేసుకోగా ప్రియుడు స్పాట్లో చనిపోగా ప్రియురాలు చికిత్స పొందుతూ ఈరోజు మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం గూడెం గ్రామానికి చెందిన పెంట చందు, భాగ్యలక్ష్మిఅనే ప్రేమికులు గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమకు పెద్దలు ఒప్పుకోక పోవడంతోఈనెల 24 న కరీంనగర్ లోని ఉజ్వల పార్క్ లో గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నారు. ఇందులో చందు అక్కడికక్కడే మృతి చెందగా ప్రియురాలు భాగ్యలక్ష్మిని కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో

మిగతా 2లో..




## ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ వార్షికోత్సవం

**ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయాలి**

**చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జి శంకర్ మాదిగ**

**రామడుగు(జనంసాక్షి):** అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్ ఫలాలు ఎస్సీలలో ఉండే 59 కులాలకు జనాభా పరంగా సమాన న్యాయం జరుగాలని గత 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించుకోబోతున్నామని, ఎమ్మార్పీఎస్30వ ఆవిర్భవ దినోత్సవము సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయాలని కార్యకర్తలకు చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జి తడగొండ శంకర్ మాదిగ విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిలుముల రాజయ్య మాదిగ, నియోజకవర్గం ఇంచార్జి తడగొండ శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు శనిగరుపు హన్మన్న మాదిగ, గంగాధర మండల అధ్యక్షుడు గంగాధర రవి మాదిగ, నాయకులు గుడిసె విజయ్ మాదిగ , గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధర మల్లేశం మాదిగలు పాల్గొన్నారు

## కిరాణషాప్ ప్రారంభించిన నాయకులు



**కోనరావుపేట(జనంసాక్షి):**కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో అక్కెనపల్లి శేఖర్ కిరణం జనరల్ స్టోర్ ఓపెనింగ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ చిన్న చంద్రం, కుమ్మరి దిలీప్ కుమార్, అక్కెనపల్లి లింగం, తిక్కల రాజు, సాగుపట్ల సిసిధర్, అక్కెనపల్లి శంకరయ్య, పుల్కం మల్లేశం,దుంపేట రాజేశం,తొట్ల శ్రీను,,ఖైరి రాజు,లక్కే నర్సయ్యలు పాల్గొన్నారు

## ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి

**- భాజపా పిలుపు**

**బిచ్కుంద జూన్ (జనంసాక్షి)** ఈ నెల ఐదవ తేదీన మన ప్రధాని నరేంద్ర మోడీ బుద్ధ జయంతి పార్కులో ఒక రావి చెట్టును నాటారాని, అదే విధంగా శామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏక్ పేడ్ మాకే నామ్ అంటే అమ్మ పేరిట ఒక మొక్క అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేయాలనీ ప్రతి బిజెపి కార్యకర్త ఒక మొక్కను నాటాలని బీజేవైఎం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గంలో ఏక్ పేడ్ మా కె నామ్ కార్యక్రమంలో, మొక్కలను కార్యకర్తలకు పంచడం జరిగిందని, ప్రతి కార్యకర్త అమ్మతో కలిసి మొక్కను నాటాలని, ఫోటో దిగాలని ప్రతి ఒక కార్యకర్త తల్లిని గౌరవించినట్టే ప్రకృతి ని గౌరవించి కాపాడాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు, జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ పటేల్, బీజేవైఎం బిచ్కుంద మండల అధ్యక్షుడు బుడాల గంగరాజు, మండల అధ్యక్షుడు మల్లికార్జున్ దేశాయ్ ఉపాధ్యక్షులు సంతోష్ పటేల్, మొగులు గౌండ, కల్లాలి బాలు బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రమాణ స్వీకారం



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** సుంకరి అల్వార్ దాస్ 1986లో వాకర్స్ ఇంటర్నేషనల్ ను స్థాపించినారు. ఈ వాకర్స్ ఇంటర్నేషనల్ అందరికి ఆరోగ్యం అనే కాన్సెప్ట్ నడుద్దాం .. నడిపిద్దాం .. ఆరోగ్యమైన సమాజం నిర్మిద్దాం అనే కాన్సెప్ట్ లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ లాగా వాకింగ్ చేయుచూ సేవా కార్యక్రమాలు చేయాలనే సంకల్పంతో ప్రతి పౌరుడు నడకతో ఆరోగ్యం సాదించాలనే ఉద్దేశ్యంతో వాకర్స్ ఇంటర్నేషనల్ ఏర్పాటు చేయడం జరిగిందని వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా కో ఆర్డినేటర్ అన్నమనేని సుధాకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 వరంగల్ జిల్లా కేంద్రంగా సుమారు 19 జిల్లాల పరిధిలో 75 సంఘాలతో తన సేవలందిస్తున్నదన్నారు ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేయుటకు స్థానిక అన్నమనేని గార్డెన్స్ కోతిరాంపూర్ లో ఈ నెల 30 ఆదివారం ఉదయం 9.30 గంటల నుండి నిర్వహించుటకు నిర్ణయించినామన్నారు. ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 గవర్నర్ వాకర్స్ పచ్చిమట్ల ఎల్లాగౌడ్ , జిల్లా గవర్నర్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్గా ఉంటారని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్యే సత్యనారాయణ, యాదగిరి సునీల్ రావు మేయర్, నగరపాలకసంస్థ, కాశ్మీర్ గడ్డ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, జంగిలి ఐలేందర్ యాదవ్ , తడక కుమారస్వామి గౌడ్, వాకర్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కో ఆర్డినేటర్, అన్నమనేని సుధాకర్రావు , డిస్ట్రిక్ట్ ఏరియా కోఆర్డినేటర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్ , డిప్యూటి గవర్నర్ గొట్టిముక్కుల రవీందర్, డిప్యూటి గవర్నర్, గుడిపాటి రమణారెడ్డి, డిప్యూటి గవర్నర్, ఎస్. గౌతంరెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాకర్స్ సంఘాల అధ్యక్ష , కార్యవర్గ సభ్యులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

సైదాపూర్ (జనంసాక్షి) :సైదాపూర్ మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు పల్లెని రవీందర్ వు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షులు కొత్త మల్లారెడ్డి వెన్నంపల్లి సహకార సంఘం మాజీ అధ్యక్షులు సారబుడ్ల రాజిరెడ్డి బొద్దుల తిరుపతి రవీందర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎడపల్లి సంతవేలం



**ఎడపల్లి, (జనంసాక్షి ) :** ఎడపల్లి సంత ఆదాయం 4 లక్షల 40 వేలు పలికింది. ఈ మేరకు శుక్రవారం గ్రామ కార్యదర్శి బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఎడపల్లి గ్రామ ప్రత్యేక అధికారి శంకర్ నాయక్ సమక్షంలో నిర్వహించిన వేలంలో మజర్ అనే వ్యక్తి 4 లక్షల 20 వేలకు ఎడపల్లి సంత వేలంను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బాలరాజు గౌడ్ తో పాటు సిబ్బంది దత్తు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు



పెద్దపల్లి,జూన్ 28(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని తెనుగువాడ,అమర్ నగర్, పోముదిరాజ్ కులస్తులు కలిసి ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా మత్స్య శాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఈ బోనాల పండుగను ముదిరాజ్ కులస్తులందరం కుడి ఎంత ఘనంగా డప్పు చప్పుల్లతో ఎంతో ఘనంగా నిర్వహించనుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక సంపత్, గంగుల సంతోష్,భూతగడ్డ శ్రీనివాస్, తిరుపతి, మౌటం శంకర్, ఆశాలు, మాటం నర్సింహం,సంతోష్ తో పాటు ముదిరాజ్ కులస్థులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## టెండర్లు ఖరారు

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

పెద్దపల్లి,జూన్ 28(జనంసాక్షి) : పారదర్శకంగా సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాలకు సంబంధించి పలుటెండర్లు ఖరారు చేశామని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సాంఘీక సంక్షేమ శాఖకు సంబంధించి పలు అంశాలపై దాఖలైన టెండర్లను ఓపెన్ చేశారు. పెద్దపల్లి జిల్లాకు సంబంధించి 6 సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాలకు సరఫరా నిమిత్తం ఫుడ్ ప్రొవిజన్స్, కోడి గుడ్లు, చికెన్, పండ్లు, కూరగాయల సరఫరాకు సంబంధించిన టెండర్లను అదనపు కలెక్టర్ టెండర్ దారుల సమక్షంలో ఓపెన్ చేసి ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సాంఘీక సంక్షేమ శాఖ విద్యాలయాల సొసైటీ జిల్లా కో ఆర్డినేటర్ జే.జే.థెరిస్సా, డిపిసి సభ్యులు, ప్రిన్సిపాల్, టెండర్ దారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తన శుద్ధిపై అవగాహన



పెద్దపల్లి,జూన్ 28(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి అలివేణి ఆధ్వర్యంలో రైతులకు వరి మరియు ఇతర పంటలపై విత్తన శుద్ధి పై అవగాహన కార్యక్రమం చేపట్టారు ఇందులో భాగంగా సూడోమోనాస్ మరియు ట్రైకోడెర్మా విరిడీతో 10 గ్రాముల పొడిని ఒక కిలో పొడి విత్తనాలకు కలపాలని లేదా నాటు వేసే ముందు నారుమడి యొక్క వేర్లను అరగంట ట్రైకోడెర్మా విరిడి పొడిని కలిపిన నీటిలో నానబెట్టి నాటు వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శిరీష మరియు రైతులు వేల్పుల నంబయ్య , నరసింగం , మల్లికార్జున రావు, రైతులు పాల్గొన్నారు.

## మంజీరా..మీ జాగీరా..?

చెప్పుకొంటుండటంతో ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. హజ్గుల్ మంజీరా నది ఒడ్డున గ్రామం నుంచి అనుమతులు లేని చోట సైతం పోలీసుల, రెవెన్యూ శాఖ అధికారుల సహకారంతో తోడేస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుకను లోడు చేసుకొని అక్రమ రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారయంత్రాంగంలో చలనం లేకపోవటం గమనార్హం. బిచ్కుంద బాన్సువాడ, మద్నూర్, బిర్కూర్ సరిహద్దు మధ్య నుంచి మంజీరా వాగు ప్రవహిస్తుంది. అది మేట వేసిన ప్రాంతంలో ఇసుకను అధికార పార్టీకి చెందిన అక్రమార్కులతో పాటు భాజపా, బీఆర్ఎస్ పార్టీ పేరు చెప్పుకొని తోడేస్తున్నారు. అయితే గత కొన్ని రోజులుగా జనంసాక్షి దినపత్రిక విలేకరి వరుస కథనాలతో అక్రమార్కులకు తలనొప్పిగా మారగా సదరు రాస్తున్న విలేకరులకే బెదిరింపులకు గురి చేస్తున్నారు. సదరు గుత్తేదారులు జీరో లారీలకు ప్రాధాన్యత ఇస్తుండటంతో ఇసుక కోసం ఆన్లైన్లో డీడీలు తీసిన వారికి కూడా సరైన మార్గంలో ఇసుక లభించకపోవడంతో వారు ఆవేదన చెందుతున్నారు. మైనింగ్ శాఖ అధికారులకు కూడా బెదరకుండా జీరోలో లారీలు నింపడం గమనార్హం. గతంలో ఇదే పరిస్థితి నెలకొన్నపుడు సెబ్, విజిలెన్స్ అధికారుల ముమ్మర దాడులు నిర్వహించటంతో అక్రమ రవాణాకు కాస్త బ్రేక్ పడింది. మళ్లీ కొన్నిరోజులుగా ఇసుక దోపిడీ మొదలైంది. ముఖ్యంగా బిచ్కుంద మండలంలోని హజ్గుల్, గుండెనెమ్లి గ్రామ సరిహద్దుల నుంచి ఈ అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. దీనివలన మంజీరా నది ఒడ్డునున్న గ్రామాల్లో పొలాల్లో ఉన్న బోర్లు ఒట్టిపోతున్నాయి. ఇసుక తోడేయ్యటం వలన బోర్లలో నీటిమట్టం పడిపోయి పంటలు ఎండిపోతున్నాయంటూ రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాపై కొరడా ఝుళిపించాలని జనం కోరుతున్నారు.

## యుద్ధ ప్రాతిపదికన జాతీయ రహదారి భూ సేకరణ పూర్తి చేయాలి

**పాఠశాల అభివృద్ధి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**కాల్వశ్రీరాంపూర్:** పాఠశాల అభివృద్ధి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాల అకాడమీ అధికారి డాక్టర్ పీఎం షేక్, జిసిడివో కవిత, మండల విద్యాశాఖ అధికారి సురేందర్, సంబంధిత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్స్, ఎపిపి పిఆర్ లు, తదితరులు పాల్గొన్నారు.

నిర్ణిత గడువులోగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

నిర్ణిత గడువులోగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు
తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు..

**ప్రేమికుల ఆత్మహత్యాయత్నం**

ని చికిత్స అందిస్తుండగా శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రేమ జంట ఆత్మహత్య చేసుకొని మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయాలనుకున్నాయి

## బొగ్గు గనుల వేలం ఆపాలి..

చేస్తుందని అన్నారు. నగరీకరణ పేరుతో దేశంలో ఆరు లక్షల కోట్ల విలువైన అస్తూలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టిందని అందులో భాగంగానే కోట్ల విలువైన గనులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయాన్ని తీసుకుందని విమర్శించారు. గత పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం దాదాపుగా 200 బొగ్గు బావులను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టారని, ప్రభుత్వ రంగంలో గనులు లేకపోతే యువతకు ఉపాధి అవకాశాలు కనుమరుగవుతాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకోలేకపోయారని విమర్శించారు. ప్రస్తుతం సింగరేణి 40 వేల మంది పర్మినెంట్ కార్మికులకు మరో 26వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నదని, రికార్డు స్థాయిలో అతి తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్న ఘనత సింగరేణి సంస్థకే చెందుతుందని అన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక రూపాలలో ఆదాయాన్ని తీసుకొస్తున్న సింగరేణిని ప్రైవేటీకరణ అప్పజెప్పి ప్రభుత్వ ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమననీతిని రాష్ట్ర ప్రజానీకం ఖండించాలని అన్నారు సిపిఎం పార్టీ జిల్లా కార్యద్వివర్గ సభ్యులు ఏ.మహేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల కుమారస్వామి,నాయకులు ఎన్.బిక్షపతి, కృష్ణకుమార్, సురేష్, క్రాంతి, కె.శివకుమార్, కృష్ణ, మహేష్, బాలకృష్ణ, భాగ్య, దీప, అంజలి, జమున, మహేశ్వరి, సృజన, అనూష,శంకర్ పాల్గొన్నారు.

# స్వర్గీయమాజీ ప్రధాని పి,వి, నర్సింహారావు జయంతి వేడుకలు




**సిరిసిల్ల టౌన్ జూన్ 28 (జనం సాక్షి)** బహు భాషా కోవిదుడు, మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు సేవలు చిరస్మ రణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. సిరిసిల్లలోని గాంధీ చౌక్ లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న, పీ.వీ నరసింహారావు 103 వ జయంతిని పురస్కరించుకుని పుష్పాంజ ులులను ఘటించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి మొట్టమొదటిగా ప్రధానిగా పీవీ నరసింహారావు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో మంత్రిత్వ శాఖల పదవులకు. వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. రాజీవ్ గాంధీ అకాల మరణానంతరం తర్వాత కష్టకాలంలో భారత దేశ ప్రధానిగా ఐదు సంవత్సరాలు చేపట్టి భారతదేశానికి పునర్ వైభవాన్ని తెచ్చారని ఆర్థిక సంస్కరణలతోపాటు భూసంస్కరణలు తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు, భారత దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగీతం శ్రీనివాస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సెల్ అధ్యక్షులు సూర దేవరాజు, చెందిన, రోజా, తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి- ఏబీవీపీ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 (జనం సాక్షి)**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చలో విద్యా శాఖ అధికారి కార్యాలయం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కన్వీనర్ రోహిత్ మాట్లాడుతూ రాష్ట్రంలో గల విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కామారెడ్డి జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడి పెరిగిపోయిందని జీవో నెంబర్ వన్ ప్రకారం పాఠశాలలో పుస్తకాలు గానీ స్కూల్ డ్రెస్సులు గాని అమ్మ రాదని ప్రభుత్వం జీవో ఇచ్చినప్పటికీ విద్యాధికారులు నిద్రమత్తులో ఉండి పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా విద్య హక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం పేద విద్యార్థులకు సీట్లు కేటాయించాలని,ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలను తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని. డిమాండ్ చేశారు లేనియెడల ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్ కన్వీనర్ ఖలీల్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ప్రత్యూష, వరుణ్, వెంకటేష్, మానస, అల్తాఫ్, శ్రేయ, విద్యార్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ ఎక్కడ

## బి ఆర్ ఎస్ వి, రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



**సిరిసిల్ల టౌన్ జూన్ 28 (జనం సాక్షి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బి,ఆర్,ఎస్,వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం టిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాల నియామకాలు చేపడతామని, నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు, జాబ్ కాలండర్ ఎక్కడా అని ప్రశ్నించారు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో నిరుద్యోగులు, విద్యార్థులు యువత పక్షాన భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతు వదని హెచ్చరించారు కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నడిమెట్ల సందీప్, ఒగ్గు అరవింద్, మిరియాలతిరుపతి,తదితరులు పాల్గొన్నారు

# మూఢనమ్మకాలతో ఎలాంటి ప్రయోజనం ఉండదు

## మూడు బజార్ల లో దించి పోసినంత మాత్రాన ప్రజల సమస్యలు పరిష్కారం కావు

## నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ ( ప్రభు)



**జమ్మికుంట, జూన్ 28 (జనం సాక్షి ):** భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో కూడా ప్రజలు తమ మానసిక,శారీరక, ఆర్థిక సమస్యలకు మాయలు, మంత్రాలు కారణమని భూత వైద్యులు చెప్పిన మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మూఢనమ్మకాలతో మూడు బజార్ల కూడళ్లలో కోడిగుడ్లు, మాంసంతో వండిన వంటకాలు పెట్టి దించిపోస్తున్నారని, వాటికి ప్రజలు ఎలాంటి భయాందోళన చెందవద్దని ఈ దించి పోసుల్లతో ఎలాంటి ప్రయోజనాలు ఉండవని నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) ప్రజలకు తెలియజేశారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గౌతమి హాస్టల్ కోరపల్లి రోడ్డు నుండి కృష్ణ కాలనీ వెళ్లే ముడు దారుల కూడలిలో ఉన్న దించి పోసుల్లను స్వయంగా తన చేతులతో తీసి మీడియా ముందు అందరికీ కనబడే విధంగా పట్టుకుని బహిర్గతం చేశారు.ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పౌష్టికాహారం తీసుకోవాలని ఆయన కోరారు.దించుపోసిన కవర్లో ఉన్నటువంటి కోడిగుడ్లు వండిపెట్టిన మాంసం, అన్నం నిమ్మకాయలుతినడం వల్ల అనేక ఆరోగ్య ఉపయోగాలు ఉన్నప్పటికీ ప్రజల అజ్ఞానపు ఆలోచనలతో వారు తినకుండా, కనీసం ఆకలితో అలమటిస్తున్న వారికీ కూడా పెట్టకుండా రోడ్డు పాలు చేయడం విడ్డూరమని, ఇలాంటి మూఢ నమ్మకాల వైపు వెళుతూ వాళ్ళు మానసిక రోగులుగా మారి ఆరోగ్యాలు నాశనం చేసుకోవడమే కాకుండా ఆర్థికంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాలు కురవడంతో వాతావరణంలో అనేక మార్పులు రావడం వల్ల అనేక సీజనల్ వ్యాదులు వస్తున్నాయని, వ్యాదులు ప్రబలిన ప్రజలు హాస్పటల్ కి వెళ్లి డాక్టర్లను సంప్రదించి వారు చెప్పిన సూచనలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# బీడీ కార్మికులకు పెరిగిన కూలి అందించాలి

## "జూలై 1 నుండి పెరిగిన వేతనాలు అమలు చేయాలి

## సిఐటియు నాయకులు మూషం రమేష్




**సిరిసిల్ల టౌన్ జులై 28 (జనం సాక్షి)** బీడీ కార్మికులు సంఘటితం కావాలని కోరుతూ జూలై 1వ తేదీ నుండి బస్తీ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు బిడి వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు మోసం రమేష్ తెలిపారు. సిరిసి ఓల్లలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘాల ఐక్య పోరాటం వల్లే బీడీ కార్మికులకు వ్యాఖరణకు నెలసరి ఉద్యోగులకు వేతనాలు పెరగడం జరిగిందన్నారు. ఈ పెరిగిన వేతనాలు మే 1 నుండి అమలవుతున్నాయని,ఈ వేతనాలను జూలై ఒకటి నుండే అమలు చేయాలని కోరారు. 1000 బీడీలకు 249 రూపాయల 99 పైసలు, బీడీ కార్మికులైన ప్యాకర్లకు నెలకు 3600 రూపాయలు, నెలసరి ఉద్యోగులకు 1700 చొప్పున ఇవ్వాలన్నారు. అధికారులు అన్ని బీడీ కంపెనీలలో తనిఖీలు నిర్వహించి తక్కువ కూలి చెల్లిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్ని ఏరియాల్లో జులై 1 నుండి బస్తీ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గోవిందు లక్ష్మణ్, సూరం పద్మ, బెజగం సురేష్, తదితరులు ఉన్నారు

# మహెూన్నత వ్యక్తి పి.వి నరసింహారావు

## బి,ఆర్,ఎస్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య



**సిరిసిల్ల టౌన్ జూన్ 28 (జనం సాక్షి)**దేశాల్లో భారత్ ను అగ్రగామి దేశంగా నిలిపిన మహెూన్నత వ్యక్తి మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు అని బి,ఆర్,ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవన్ లో శుక్రవారం బహుభాషా కోవిదుడు మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు 103వ జయంతి వేడుకల్ని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్, పి, చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ జిందంకళ ,మాజీ టీ.ఎస్, పి, టి, డి సి, చైర్మన్ గూడూరు ప్రవీణ్ లు హాజరై పి,వి, నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలులు ఘటించారు, ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక ప్రగతిని ప్రగతి చక్రాల మీద నడిపి ప్రపంచ దేశాల్లో భారత్ ను అగ్రగామి దేశంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ప్రధాని పి, వి, నరసింహారావుదేనని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస రాజు, జిందం చక్రపాణి, కంచర్ల రవి గౌడ్, తదితరులు ఉన్నారు.

# జాబ్ మేళాలో పలువురు విద్యార్థుల ఎంపిక





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 (జనం సాక్షి)**టాస్క్ ఆధ్వర్యంలో సాందీపని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొని జాబ్ మేళా కు వచ్చిన అభ్యర్థుల కు ఇంటర్వ్యూ ప్రాసెస్ చేసి తమ కంపెనీకి అనుగుణంగా, అర్హత గల అభ్యర్థులను ఎంపిక చేశారు. జాబ్ మేళా కు 224 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జాబ్ మేళాలో 17 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 35 మంది అభ్యర్థులు తర్వాత దశ ఇంటర్వ్యూ లో ఎంపిక చేయబడతారన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ కామారెడ్డి,నిజామాబాద్ రిలేషన్షిప్ మేనేజర్ ఎం శ్రీనాథ్ రెడ్డి,కళాశాల డైరెక్టర్ ఆర్ హరిస్మరణ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబు, మనోజ్ కుమార్,టిపిఓ గణేష్,కంపెనీ ప్రతినిధులు పాల్గొ న్నారు, ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఎంపికైన అభ్యర్థులను అభినందించారు.

# పీవీ ఆర్థిక సంస్కరణలతోనే దేశాభివృద్ధి

## జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** మాజీ ప్రధాని, బహుబాషాకోవిదుడు,పీవీ నరసింహరావు జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని పీవీ కాంస్య విగ్రహానికి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాడు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి దేశ ఆర్థిక వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చిన ఘనత పీవీకే దక్కిందన్నారు. ఈనాడు దేశం ఆర్థికంగా అభివృద్ధి పథంలో ముందుకు నడువడానికి పీవీ ఆర్థిక సంస్కరణలే కారణమని ఆయన స్పష్టం చేశారు.

# కమాన్ పూర్ లో పీవీ జయంతి వేడుకలు

**కమాన్ పూర్, (జనంసాక్షి) :** బహుభాషాకోవిదుడు, నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి, పూర్వ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో బర్డే కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, సింగిల్ విండో చైర్మన్ ఇనుగంటి భాస్కర్ రావు తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పీవీ కి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**కమాన్ పూర్, (జనంసాక్షి) :** బహుభాషాకోవిదుడు, నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి, పూర్వ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో పీవీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వైద్యశాలలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాండ్ల మోహన్, అబ్దుల్ రఫిక్, దాసరి గట్టయ్య, నవునూరి నరసయ్య, ఎండి.ముస్తాక్, ఆకుల ఓదెలు, కటకం రవీందర్, కిషన్ రెడ్డి, ఇంతియాజ్ , అనవేన లక్ష్మీరాజం, బిల్లా కృష్ణ, మల్యాల మహేష్ గౌడ్, నల్లెల్లి శంకర్, బోనాల సత్యం, బంగారు గట్టయ్య తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత



## మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి

**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం మంథని మున్సిపల్ చైర్మన్ రమ సురేష్ రెడ్డి తమ పాలకవర్గం, కమిషనర్, మున్సిపల్ సిబ్బందితో కలిసి నిర్వహించారు. మంథని మున్సిపల్ పరిధిలోని బస్టాండ్ , కూరగాయల మార్కెట్ తదితర కాలనీలను నేరుగా పరిశీలించి జన సంచార ప్రాంతాలు, పరిసరాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. పూల కుండీలు, డ్రమ్ములు,టైర్లు వంటి వాటిలో నిల్వ ఉండే నీటిని కనీసం వారానికి ఒక రోజు తొలగించి శుభ్రం చేసుకోవాలని కోరారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మనం వినియోగించినటువంటి వస్తువులలో వర్షపు నీరు చేరి ఆ నీటిలో సూక్ష్మ క్రిములు తయారయ్యే అవకాశం వుంది వాటి మూలంగా మలేరియా డెంగ్యూ మరియు ఇతర వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున నిల్వ ఉన్న అపరిశుభ్ర నీటిని తొలగించి రోగాల భారీన పడకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వంతో ప్రజలు మమేకమై ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున్ తో పాటు స్థానిక మున్సిపల్ చైర్మన్ శ్రీపతి బాణయ్య కౌన్సిలర్లు గుండ విజయ లక్ష్మి, పాపారావు వేముల లక్ష్మి సమ్మయ్య,మున్సిపల్తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రలైటింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలి



**చొప్పదండి, జూన్ 28 (జనం సాక్షి):** చొప్పదండి పట్టణంలో ఆగిపోయిన సెంట్రలైటింగ్ పనులను వెంటనే ప్రారంబించి, పూర్తి చేయాలని, పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మునిసిపల్ కమీషనర్ నాగరాజు, చైర్పర్సన్ గుర్రం నీరజలను 4వ వార్డు కౌన్సిలర్ చేపూరి హేమ కోరారు. మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్యసమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ పనులు నిలచిపోవడం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని దీని వలన ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నారని ఆమె వాపోయారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఇప్పుడు పద్ద చిన్న వర్గాలకే రోడ్లు జలమయం ఆవుతున్నాయని, పెద్ద వర్షాలకు అయితే ఇండ్లు మునిగే పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే. సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని కమిషనర్ ను ఆమె కోరారు. వర్షాకాలం వచ్చినందున సానిటేషన్ పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని, దోమల నివారణ కై పట్టణంలోని పలు వార్డుల్లో నీటి నిలువలు లేకుండా చూడాలని, ఫాగింగ్ మరియు గడ్డి మందు చేయించాలని ఇంకా పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె కోరారు.

# విద్యార్థి సంఘాల నాయకుల నిరసన




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నోటికి నల్ల బట్ట కట్టుకొని శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం విద్యార్థుల, యువకుల పట్ల అప్రకటిత ఎమర్జెన్సీ ని విధిస్తున్నట్లుగా ప్రశ్నించే వారిని నిర్బంధిస్తూ లాఠీ చార్జీలు చేస్తున్నారని. అదేవిధంగా నలభై లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి విద్యను వ్యాపారం చేసి అంగట్లో సరుకు లాగా 30 లక్షల నుంచి 50 లక్షలకు నీట్ మరియు నెట్ పేపర్లని అమ్ముకునే విధానం చూస్తే పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలను ఆదాయ వనరులుగా బిజెపి ప్రభుత్వం చూస్తుందనేది అర్థమవుతుందన్నారు.పేరుకు ఎంక్వైరీ కమిషన్ వేస్తున్నామని చెప్తూ ఎన్ టి ఏ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి ఉన్నప్పుడే పేపర్ లీకేజీ జరిగిందని. ఇప్పుడు అదే వ్యక్తిని ఎంక్వైరీ కమిషన్ ఆఫీసర్ గా నియమించడం చూస్తుంటే బిజెపి ప్రభుత్వం పాత్రధారులను చూపిస్తూ సూత్రధారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పేపర్ లీకేజీకి కారకులైన నాయకులను అరెస్ట్ చేయకుండా వారిని కాపాడే ప్రయత్నం మోడీ ప్రభుత్వం చేస్తున్నారన్నారు.లీకేజీ నీట్ ని రద్దు చేయకుండా విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించకుండా అవకతవకలకు పాల్పడ్డ వారికే కౌన్సిలింగ్ నిర్వహిస్తామని చెప్పకనే చెపుతున్నారన్నారు. మోడీ నిరంకుశ పాలనకు దేశవ్యాప్తంగా వున్న విద్యార్థులు తగిన గుణపాఠం చెప్పేందుకు ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘ నాయకుల పై లాఠీ చార్జ్ చేస్తూ అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా నిజాలు నిగ్గు తేల్చి పార్లమెంట్లో నీట్ నెట్ పేపర్ లీకేజీలపై చర్చలు జరిపి దోషులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విద్యార్థులకు ఏ విధంగా న్యాయం చేస్తారో తెలియజేయాలన్నారు లేని పక్షంలో విద్యార్థి పోరాటాలు ఉధృతంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్, బివిఎం రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విటల్, భరత్, ప్రసన్న్, రాహుల్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పీవీ

## మంత్రి శ్రీధర్ బాబు



మంథని, (జనంసాక్షి ) : భారతదేశంలో ఆర్థిక సంస్కరణలకు రూపకర్త పివి నరసింహారావు అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఢిల్లీలోనీ తెలంగాణ భవన్ లో బహుభాషాకోవిదుడు, నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి, పూర్వ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొని పివీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. వారి వెంట ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉన్నారు.

# మెరుగైన వైద్యం అందించాలి

## దుద్దిల్ల శ్రీను బాబు

**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ తండ్రి కరీంనగర్ లోని మెడికవర్ హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొడుతుండగా వారిని దుద్దిల్ల శ్రీనుబాబు పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే రామగుండం కి చెందిన గోలి వెంకటరమణ, గజ్జెల శంకర్ లు అనారోగ్యంతో చికిత్స పొడుతుండగా వారిని శ్రీను బాబు పరామర్శించారు.

# ఘనంగా పివి నరసింహారెడ్డి జయంతి వేడుకలు




**ఎల్లారెడ్డిపేట, జూన్ 28,** ప్రజాతంత్ర: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దివంగత మాజీ ప్రధాని పివి చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ పివి నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆర్థిక సంస్కరణలు తేవడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక మాంద్యంలో ఇబ్బందులు పడ్డ భారతదేశం మాత్రం తట్టుకొని నిలబడ గలిగిం దన్నారు. 12 భాషలలో ప్రావీణ్యం సంపాదించి మాట్లాడగలిగి బహు భాషా కోవిదుడుగా కీర్తి గడించడం జరిగిందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వంగర గ్రామంలో పుట్టిన బిడ్డగా భారతదేశానికి ప్రధానమంత్రిగా ఐదు సంవత్సరాల పాటు సేవలందించిన మహనీయుడిగా చరిత్రలో నిలిచిపోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎంపిల మెజార్టీ లేకున్నా మైనార్టీ ప్రభుత్వాన్ని చాకచక్యంగా ఐదు సంవత్సరాల పాటు నడిపినటువంటి వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కోమిరెడ్డి తిరుపతి, జిల్లా కార్యదర్శి వంగ , కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నంది కిషన్, చెన్ని బాబు, గంట బుచ్చగౌడ్, రఫీక్, పందిర్ల శ్రీనివాస్, కొత్తపల్లి దేవయ్య, యాదవ్, గంట అంజయ్య, మేగి నర్సయ్య, అనవేని రవి, తిరుపతిరెడ్డి, రమేష్, గుడ్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా కోట సతీష్ కుమార్

**ఎల్లారెడ్డిపేట, జూన్ 28,** ప్రజాతంత్ర: ఎల్లారెడ్డిపేట మండలం లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా కోట సతీష్ కుమార్‌ను లయన్స్ క్లబ్ సభ్యులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. సతీష్ కుమార్ ఎన్నిక పట్ల లయన్స్ క్లబ్ సభ్యులు, ప్యారిస్ లేన్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ విద్యానగర్ శాఖ సభ్యులు అభినందనలు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాయి శివ పంక్షన్ హాల్లో శుక్రవారం సాయంత్రం కోట సతీష్ కుమార్ ప్రమాణ స్వీకరోత్సవం కార్యక్రమం జరిగిందన్నారు. సౌమ్యులు, నిరంతరం సామాజిక సేవకు కృషీ చేస్తున్న కోట సతీష్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవానికి లయన్స్ క్లబ్ సభ్యులు, అభిమానులు, మిత్రులు హాజరయ్యారు.

## ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపిన వెలిచాల రాజేందర్‌రావు



**ఎల్లారెడ్డిపేట, జూన్ 28,** ప్రజాతంత్ర: పదోన్నతి కోసం 10 ఏళ్ల పాటు ఎదురు చూసి విసిగిపోయిన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు శుక్రవారం సెల్ ఫోన్ ద్వారా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫోన్‌లో రాజేందర్‌రావు మాట్లాడుతూ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని చెప్పడానికి ఈ పదోన్నతులే నిదర్శనం అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం మాటలతో కోటలు కట్టింది తప్ప ఏ ఒక్కరికి న్యాయం చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి ప్రభుత్వ రంగ విద్యపై ఉన్న మమకారాన్ని చూపిందని అన్నారు. ప్రతి ఒక్కరిని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలనే సదుద్దేశంతో నడుస్తున్న బడిబాట కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించడం హర్షణీయమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాఠశాలలకు దీటుగా విద్య బోధన చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులను కోరారు.

## మాజీ ప్రధాని దివంగత పి. వి. నరసింహారావు జయంతి



**ముస్తాబాద్ జూన్ 29 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలకేంద్రం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పీవీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా జడ్పీటీసీ మాట్లాడుతు దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చి దేశాభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి పీవీ అని కొనియాడారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రాజు మాట్లాడుతూ పాములపర్తి వేంకట నరసింహారావు.. భారతదేశ ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన మొదటి దక్షిణ భారతీయుడు అని,. . భారతదేశ రాజకీయ చరిత్రలో .తెలంగాణ పల్లెలో పుట్టి ఢిల్లీ పీఠాన్ని అధిరోహించిన దురంధరుడు. బాహుభాష కోవిధుడు, పి.వి. నరసింహారావు అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, భావితరాలకు స్ఫూర్తిగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుండం నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఉచిడి బాల్ రెడ్డి, ఎస్సీ సెల్ తలారి నర్సింలు, సింగిల్ విండో డైరెక్టర్ కొండల్ రెడ్డి, కొప్పు రమేష్, మధాసు అనిల్, రంజాన్ నరేశ్, మిరుదొడ్డి బాను, మమిండ్ల శ్రీకాంత్ ,దికొండ దశరథ్, కదిరే సతన గౌడ్, నవీన్ గౌడ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి బత్తుల డాక్టర్ గీతాంజలి



**ముస్తాబాద్ జూన్ 29( జనం సాక్షి )** వర్షాకాలం నేప థ్యంలో మలేరి యా, డెంగీ తదితర వ్యాధులు ప్రబల కుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ముస్తాబాద్ మండల ప్రభుత్వ వైద్య అధికారిని బత్తుల గీతాంజలి అన్నారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఆరోగ్యం కాపాడుకోడానికి కాచి వడపోసిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్‌తో క్లోరినేషన్ చేయాలన్నారు. పీహెచ్ సీలో సీజనల్ వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్త అవసరమన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని పీవీ వర్ధంతి వేడుకలు



**యైటింక్లయిన్ కాలని జూన్ 28 (జనంసాక్షి) :** బహుముఖ ప్రజ్ఞాశాలి భారత తొమ్మిదవ ప్రధానమంత్రి స్వర్గీయ మాజీ పివి. నరసింహారావు జయంతిని కాలని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో పీవీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన దేశానికీ చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో 8వ కాలని పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్

**యైటింక్లయిన్ కాలని జూన్ 28 (జనంసాక్షి) :** రామగుండం కార్పోరేషన్ పరిధిలోని 18వ డివిజన్ అల్లూరు గ్రామంలోని శ్రీ సంతోషిమాత అమ్మవారిని రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సతీమణి మనాలీ ఠాగూర్ శుక్రవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం భక్తులతో కలిసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గ ప్రాంతం ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఆమె వెంట మహిళలలు ఉన్నారు.

## వర్షాకాలంలో ఉత్పత్తికి అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలి

## సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్‌వీకే శ్రీనివాస్



**యైటింక్లయిన్ కాలని జూన్ 28 (జనం సాక్షి) :** వర్షాకాలంలో ఉత్పత్తికి అంత రాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్‌వీకే శ్రీనివాస్ డివిజన్ అధికారులకు సూచించారు. శుక్రశారం ఆయన జీఎం ఎల్‌వీ సూర్య నారాయణతో కలిసి ఓసిపి -3 ప్రాజెక్టును సందర్శించారు. ఆనంతరం క్వారీ లోనికి దిగి పని స్థలాలను అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాలు పెరుగుతున్న దృష్ట్యా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రైన్లను క్వారీలకు వచ్చే కాలువలు వాగులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. రోడ్లు చెడిపో కుండా రోడ్ల ఇరువైపులా వర్షపు నీరు ఆగకుండా వెళ్ళిపోయే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట ఓసిపి-3 ప్రాజెక్ట్ అధికారి సుంకరి మధుసూదన్, సర్వే అధికారి ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మొహమ్మద్, ఇతర అధికారులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 28 (జనంసాక్షి).** భారతరత్న బహు భాషా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను శుక్రవారం అర్బన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడ పిల్లీ కనకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అర్బన్ మండలంలోని నంది కమాన్ వద్ద పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం అధ్యక్షుడు పిల్లి కనకయ్య మాట్లాడుతూ పీవీ నరసింహారావు దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు చేశారని గుర్తు చేశారు. వారు భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక వ్యక్తి కుటుంబానికి18 ఎకరాల కంటే ఎక్కువ ఉండకూడదని భూ సంస్కరణలు చేసిన ఘనత ఆయనదే అన్నారు. ఉమ్మడి కరీనగర్ నుండి కామారెడ్డి వరకు రైల్వే లైన్,వరద కాలువ కొరకు పెద్దపెల్లిలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల, గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుడుంబా పట్టివేత

**చొప్పదండి ,జూన్ 28 (జనం సాక్షి ):** మండలంలోని రాగంపేటలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు చేసిన దాడిలో (11) లీటర్ల గుడుంబా పట్టుకొని ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ కరీంనగర్ సీఐ కె. నాగేశ్వరరావు తెలిపారు. గ్రామంలో గుడుంబా అమ్ముతున్నారని పక్కా సమాచారంతో దాడి చేయగా లభ్యమైన 11 లీటర్ల గుడుంబా స్వాధీన పరచుకుని ఇద్దరు నిందితు లు బాసర వేణి శ్రీనివాస్ ధర్మారం మండలం బంజరు పల్లెకు చెందిన ఇస్లావత్ కేవ్లా నాయక్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారిని స్థానిక ఎక్సైజ్ స్టేషన్,కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. ఈ దాడులలో . ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది కుమార్ యాదవ్,ఖాసింబి, కమలాకర్ ,కమలుద్దిన్, సంతోష్ పాల్గొన్నారు.

# సంస్కరణలకు ఆధ్యుడు పీవీ నరసింహారావు

## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,జూన్ 28(జనంసాక్షి) :** బహుభాషా కోవిదుడు సంస్కరణలకు ఆధ్యుడు పీవీ నరసింహారావు అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయాక్ దామోదర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శుక్రవారం పీవీ నరసింహారావు జయంతి వేడుకలను స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పివి నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు.ఆయన చేసిన సేవలు మరువలేనివని స్పష్టం చేశారు. పీవీ నరసింహారావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. పీవీ నరసింహారావు చేసిన సేవలకు గాను ఆయన అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న అవార్డుతో సత్కరించడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. పీవీ నరసింహారావు అంచలంచలుగా ఎదిగి దేశ ప్రధాని పీఠాన్ని అధిరోహించిన గొప్ప మహోన్నత మేధావిగా పేరు పొందారని వారు పేర్కొన్నారు. అలాంటి మహానుభావుని జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం అవసరమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ అమిరిశెట్టి రాజలింగం, పన్నల రామన్న, గజ బింకర్ శ్రీనివాస్, దాదాసు రవీందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల వికలాంగుల సంఘం అధ్యక్షునిగా

## ముదుగంటి రామచంద్రారెడ్డి

**సుల్తానాబాద్,జూన్ 28(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండల వికలాంగుల సంఘం అధ్యక్షునిగా ముదుగంటి రామచంద్రారెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కుంచాల శ్రీనివాస్, మేకల రాజయ్య, పెగడ రాజమౌళి, కడారి కిషన్ రావు, మేకల పద్మ, ఎలుగు కుమారస్వామి,ఆర్నకొండ కొండయ్య, పోచంపల్లి రాజయ్య. తదితరులు ఎన్నికయ్యారు.

# ఆగస్టు 15వ తేదీ వరకు రైతు రుణమాఫీ చేస్తాం

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

**కమ్మర్పల్లి28జూన్(జనంసాక్షి)** ఆగస్టు 15వ తేదీ వరకు రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గారెంటీల్లో నాలుగు గ్యారెంటీలు ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల లోపే అమలు చేసిందని గుర్తు చేశారు.ఎన్నికల కోడ్ ఉండడం వలన గ్యారెంటీల అమలులో కొంత ఆలస్యం జరిగిందే తప్ప ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడం జరింది. వరంగల్ డిక్లరేషన్ లో తెలిపిన విధంగా రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ పథకాన్ని జులై 1 నుండి ఆగస్టు 15 వరకు పూర్తి చేస్తామని ఆ దిశగా అధికారులకు సూచనలు ముఖ్యమంత్రి చేశారని తెలిపారు .పది సంవత్సరాలు కేంద్రంలో బిజెపి పది సంవత్సరాలు,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు.ఇప్పుడు అనవసరంగా కాంగ్రెస్ పార్టీపై బిజెపి,బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పేద ప్రజలకు 15 లక్షల రూపాయలు ఇస్తామని సంవత్సరానికి రెండు



కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రధాన అజెండాగా పెట్టుకొని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీల అమలుకు కనీసం ప్రణాళిక చేయలేదని రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్, దళితులకు మూడెకరాల భూమి,ఇంటికో ఉద్యోగమనీ చెప్పి ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి,బిఆర్ఎస్ కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకటైనని ప్రజలకు అర్థమైందని అన్నారు. ఇప్పటికైనా బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ పైన అనవసరమైన అసత్య ప్రచారాలను మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి,జిల్లా ఎన్ ఎస్యుఐ అధ్యక్షులు వేణురాజ్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, కిషన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్,టౌన్ అధ్యక్షులు నిమ్మ రాజేంద్రప్రసాద్,కో ఆప్షన్ నెంబర్ అజ్మీత్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నోళ్ల రెడ్డి,ప్రదీప్,జగదీష్, రంజిత్, శైలేందర్,రవి, రాజు ,ప్రదీప్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా

## ట్రేడ్ లైసెన్స్, ఆస్తి పన్ను సవరిస్తాం.
## రోడ్డు వెడల్పుతో సుల్తానాబాద్ కు పూర్వ వైభవం
## సుల్తానాబాద్ లో 11 కోట్లతో అభివృద్ధి ప్రణాళికలు

**సుల్తానాబాద్,జూన్ 28(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణాన్ని గతం లో ఎప్పుడు ఎన్నడూ లేని విధంగా సుందరంగా తీర్చిదిద్దేం దుకు మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పదవి కాలంలో,11 కోట్లతో అభివృద్ధి పనుల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై మాట్లాడారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ సుందరంగా తీర్చిదిద్దేందుకు పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు ఆధ్వర్యంలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. 11 కోట్ల నిధులతో సుల్తానాబాద్ పట్టణాన్ని సుందరీకరించేందుకు తగు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు విజయ రమణారావు స్పష్టం చేశారు. అంతేకాకుండా ట్రేడ్,లైసెన్స్ ఫీజులతోపాటు ఆస్తి పన్ను తగ్గించడానికి తగు చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. కరెంటు అంతరాయం ఏర్పడకుండా, సిబ్బంది, లేకపోవడంతో, కరెంటు కోతలు ఏర్పడుతున్నాయని, కరెంట్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే విజయరమణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంట్ అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలని సూచించారు. తైబజార్ నిర్వహణలో స్థానిక వాహనాలకు మినహాయింపు ఇవ్వడానికి మున్సిపల్ కౌన్సిల్లో చర్చించి నిర్ణయం తీసుకొని ఉన్నట్లు తెలిపారు. రోడ్డు వెడల్పు కార్యక్రమం అనంతరం సైడ్ డ్రైనేజ్ నిర్మాణంతోపాటు సిసి రోడ్లను నిర్మాణం చేయనున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావును.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బిరుదు సమత కృష్ణ, మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్, మేనేజర్ అలీముద్దీన్, కౌన్సిలర్లు కూకట్ల గోపి, దున్నపోతుల రాజయ్య, చింతల సునీత రాజు, అనుమాల అరుణ బాబురావు, పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి, గుర్రాల శ్రీనివాస్, కాతున్ రఫిక్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బాడీ ఫ్రీజర్ ను అందించిన లయన్స్ ప్రతినిధులు

**బోధన్, జూన్ 28 ( జనంసాక్షి ) :** మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా గ్రామాలలో వ్యక్తి చనిపోతే రెండు గంటలు నిల్వ ఉంచడం కష్టమైన సమయంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డెడ్ బాడీ ఫ్రీజర్ లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.18 డెడ్ బాడీ ఫ్రీజర్ లను పంపిణీ చేశామన్నారు. ప్రాజెక్టు చైర్మన్ లయన్ నాగరాజు మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రామీణ ప్రాంతంలో డెడ్ బాడీ ఫ్రీజర్ల కొరత ఉందన్నారు. స్థానిక లైన్స్ క్లబ్ లో, అంతర్జాతీయ లైన్స్ క్లబ్ అందిన ఆర్థిక సాయంతో వీటిని కొనుగోలు చేశామన్నారు.




కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు బసవేశ్వర రావు, కొడాలి కిషోర్, వై. శ్రీనివాసరావు, సూర్యనారాయణ, గంగారెడ్డి, మనోజ్ కుమార్, కదం ప్రకాష్ రావు, లైన్స్ క్లబ్ లో ప్రతినిధులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ




**సిరిసిల్ల టౌన్ జూన్ 28( జనం సాక్షి)** సమాజంలో క్రియాశీలకంగా వ్యవహరించే మున్సిపల్ కార్మికుల కోసం మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు.సిరిసిల్లలోని సినారె కళామందిర్ లో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మునిసిపల్ చైర్ పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ను గౌరవించుకుంటూ వారి పట్ల గౌరవభావంతో నడుచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాసేవలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వారి పట్ల నిర్లక్ష్యం వహించకుండా బ్లౌజులు, రబ్బర్ బూట్లు, మొదలగు రక్షణ సామాగ్రిని అందించడం జరుగుతుందన్నారు, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లకు, సిబ్బంది, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భూక్యా రెడ్డి నాయక్ అధికారులు ఇంజనీర్ రఘు, మెడికవర్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు, పాల్గొన్నారు

# గంజాయితో పట్టుబడ్డ నలుగురు వ్యక్తుల అరెస్ట్

## నాలుగు కిలోల గంజాయి, ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**రాజన్న సిరిసిల్ల బ్యూరో. జూన్ 28. (జనంసాక్షి).** గంజాయి సేవించడానికి అలవాటు పడి విక్రయించడం మొదలుపెట్టిన నలుగురు వ్యక్తులను సిరిసిల్ల పోలీసులు అరెస్టు చేశారు. నాలుగు కిలోల 700 గ్రాములు గంజాయి, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపిన వివరాల ప్రకారం... కలవేని ప్రవీణ్ అనే యువకుడు కరీంనగర్ లోని చెలిమెడ ఆనందరావు ఆసుపత్రిలో నర్సింగ్ కోర్స్ చేస్తున్నాడు. తన స్నేహితులు సాయి చరణ్, సాయి బబ్బిలతో కలిసి బొమ్మకల్ లో అద్దె ఇంట్లో ఉంటునాన్నడు. సాయి చరణ్, ప్రవీణ్ లు గంజాయిని అక్షయ్ కి తెలిసిన వ్యక్తుల వద్ద భద్రాచలం నుండి కొనుగోలు చేసి తీసుకొచ్చారు. ముగ్గురు స్నేహితులు కలిసి వేములవాడ సిరిసిల్లలో ఫోన్ ద్వారా ఇతరులకు సమాచారం అందించి గంజాయిని విక్రయిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం ప్రవీణ్ సాయిచరణ్ కలిసి తమకు తెలిసిన వ్యక్తి ద్వారా గంజాయితో తయారుచేసిన చాక్లెట్లను కొనుక్కొచ్చి తాము సేవిస్తూ మిగిలింది విక్రయిస్తూ వస్తున్నారు. శుక్రవారం చాక్లెట్లను విక్రయిస్తుండగా ప్రవీణ్, వెంకటసాయి, చరణ్, సాయిరాంలను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సాయి చరణ్, సాయి రామ్ లు కొంత డబ్బు గంజాయితో పారిపోయినట్లు తెలిపారు. దొరికిన వారి నుండి నాలుగు కిలోల 700 గ్రాముల గంజాయి చాక్లెట్లు, నాలుగు సెల్ ఫోన్లు రెండు బైకులు రెండు బ్యాగులు స్వాధీనం స్వాధీనం చేసుకుని వారిని ఇమాండ్ కు పంపినట్లు తెలిపారు. గంజాయి సేవించిన విక్రయించిన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. సమావేశంలో డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి, సీఐ రఘుపతి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# బద్దెనపల్లి అంగన్వాడి సెంటర్ వృద్ధాశ్రమం పరిశీలన



**రాజన్న సిరిసిల్లబ్యూరో.జూన్ 28,(జనం సాక్షి)** 'మీ ఆరోగ్యం ఎలా ఉంది.. సౌకర్యాలు ఎలా ఉన్నాయి.. భోజన వసతి ఎలా ఉంది" అంటూ వృద్ధులను ఆరా తీశారు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. జిల్లాలోని తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి లోని వృద్ధుల ఆశ్రమాన్ని శుక్రవారం సందర్శించారు. ఆశ్రమంలోని వంటగది, స్టోర్ రూం, డైనింగ్ హాల్, ఆటలను ఆడుకునే గదిని పరిశీలించారు. అనంతరం వృద్ధులను ఆత్మీయ%శీ%గా పలుకరించారు. వారి గదిలో కూర్చొని యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వృద్ధులను అడిగారు. వృద్ధులు నడిచేందుకు ఉపాధి హామీలో (వాకింగ్ ట్రాక్ )మార్గం వేయాలని అధికారులకు సూచించారు. రోజూ ఏ ఏ కూరలు పెడుతున్నారు? ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా? అని వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూం లో అన్ని సరుకులు, ఫ్రిడ్జ్ లో ఆహార పదార్థాలు పరిశీలించారు. పిల్లల బరువు పరిశీలన బద్దెనపల్లి లోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు హాజరు అయ్యారో రిజిస్టర్లో తనిఖీ చేశారు. విద్యార్థుల బరువును పరిశీలించారు. వంట గదిని పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ అంగన్వాడి లో 24 మంది హాజరు అయ్యారని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ స్థానిక మండల పరిషత్ పాఠశాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. ఆయన వెంట జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సీడీపీఓ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇ.పి.ఆపరేటర్ ట్రైనీ (కేటగిరీ-5) పోస్టులను 60 నుంచి 100 పెంపు

### జీఎం (పర్సనల్) వెల్ఫేర్ బీఆర్ దీక్షితులు



**గోదావరిఖని, జూన్ 28, (జనంసాక్షి) :** సింగోణి సంస్థ లో మణుగూరు ఏరియా లో ఖాళీగా ఉన్న ఈపి ఆపరేటర్ ట్రైనీ (కేటగిరీ-5) పోసులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయటానికి విడుదల చేసిన నోటిఫికేషన్లో ఉన్న 60 పోస్టులను 100కు పెంచామని జిఎం(ెక్యూరిటీ), జీఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి (ఎఫ్ఏసి) బి.ఆర్.దీక్షితులు తెలిపారు.ఈ సందర్భంగా జిఎం(సెక్యూరిటీ)/జీఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి (ఎఫ్ఏసి) బి.ఆర్. దీక్షితులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేయటానికి ఖాళీగా వున్న ఇ.పి. ఆపరేటర్ ట్రైనీ( కేటగిరీ-5) ఉద్యోగాలను 60 పోస్టుల నుండి 100 పోస్టులకు పెంచామని, ఇప్పటికే ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 18 నుండి 21వ తేదీ వరకు డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ నిర్వహించామని తెలిపారు.ఈ డ్రైవింగ్ ప్రొఫిషియన్సీ టెస్ట్ లో ఉత్తీర్ణులైన మొత్తం 828 అభ్యర్థులకు తేదీ 30 నాడు సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ అండ్ పి.జి. కళాశాల కొత్తగూడెంలో ఎంపిక మొత్తం పూర్తిగా మెరిట్ ఆధారంగా నిర్వహిస్తామని దీక్షితులు పేర్కొన్నారు.ఈ ప్రక్రియలో ఎవరైనా దళారులు అభ్యర్థులను మోసం చేస్తుంటే వాటి ఆధారాలతో కూడిన సమాచారం ఏదైనా లభిస్తే, కంపెనీ ఉన్నతాధికారులకుగాని,విజిలెన్స్ అధికారులకుగాని తెలిపిన యెడల వెంటనే తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## నూతన కలర్ ప్రింటర్‌ను ప్రారంభించిన: జీఎం.ఆర్‌జీ-3

**రామగిరి, జూన్ 28, (జనంసాక్షి) :** రామగుండం-3 ఏరియా జీ.ఎం.కార్యాలయంలోని సర్వే విభాగం నందు సుమారు 2.5 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన నూతన ప్లోటర్ కలర్ ప్రింటర్‌ను శుక్రవారం ఆర్.జీ -3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం జీ.రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం ఎ .శ్రీనివాసులు, అధికారి డి.జనార్ధన రెడ్డి, సివిల్ డిజిఎం పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం



**రామగిరి, జూన్ 28, (జనంసాక్షి)** :జీ.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆర్.జీ-3, ఎ.పి.ఎ ఏరియాలో సివిల్ డిజీఎంగా విధులు నిర్వహిస్తు ఈనెల 30న ఉద్యోగ విరమణపొందనున్న పద్మరాజును ఆర్జీ-3 జీ.ఎం ఎన్.సుధాకరరావు, ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లుతో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఎం లు మాట్లాడుతూ పద్మరాజు సింగరేణి సంస్థలో 42 సంత్సరాల పాటు వివిధ పదవుల్లో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ఎస్వో టూ జీఏం జీ.రఘుపతి, ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధాకృష్ణ, కె.రాజేందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి. హెచ్.వెంకట రమణ, ఏరియా ఇంజినీర్ వై. వి.శేఖరబాబు, డిజీ ఎం ఐఈడి కె.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డితో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మధునమ్మ దశదిన కార్యక్రమానికి శాసనసభ్యులు హాజరు



**గోదావరిఖని, జూన్ 28, (జనంసాక్షి)** :టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి,11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి ప్రకాష్ తల్లి దశ దిన కార్యక్రమంలో హాజరైన మంత్రివర్యులు మంథని శాసన సభ్యులు దుద్ధిల్లా శ్రీధర్ బాబు సోదరులు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్‌దుద్ధిలాశ్రీనుబాబు, మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్, రామగుండం శాసన సభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సతీమణి మనాలిఠాకూర్, చెన్నూర్ శాసన సభ్యులు వివేక్‌వెంకటస్వామి, మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, పెద్దెల్లి ప్రకాష్ తల్లి పెద్దెల్లి మధునమ్మ దశదిన కార్యక్రమానికి హాజరయ్యారు.ప్రకాశ్ నివాసానికి వెళ్లి మధునమ్మ చిత్రపటానికి ఆ దేవుని వేడుకొని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.